నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 23: నాగారం సబ్ స్టేషన్ పరిధిలో 11కేవి సింహపురి కాలనీ ఫీడర్, గాంధీ నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ కామేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలు కాలనీల్లో సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

నాచారం ఫీడర్ పరిధిలో..

రామంతాపూర్: చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా హబ్సిగూడ సెక్షన్ 11 కేవీ నాచారం ఫీడర్ ఐఐటీటీ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ రాంరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 10. 30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు హబ్సిగూడ వీధినంబర్ 1నుంచి 3 వరకు హరిజన బస్తీ, పీఎన్‌టీ కాలనీ, కాకతీయనగర్ పార్కు ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు.

కీసర మండల కేంద్రంలో...

కీసర : కీసరలోని 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులతో పాటు రోడ్డుకు కిరువైపులా కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ మురళీకృష్ణ తెలిపారు. 11కేవీ పెద్దమ్మ చెరువు, 33/11కేవీ అంకిరెడ్డిపల్లి నుంచి కేజీఎఫ్ వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

అగ్ని ప్రమాదం

మల్కాజిగిరి, జనవరి 23: మణికంఠ పూజా స్టోర్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. మల్కాజిగిరికి చెందిన కేశవదేవరాయ ఆనంద్‌బాగ్ చౌరస్తాలో మణికంఠ పూజా స్టోర్ నడిపిస్తున్నాడు. సోమవారం రాత్రి స్టోర్‌ను మూసి వెళ్లారు. అర్ధరాత్రి స్టోర్‌లో నుంచి పొగలు వస్తుంటే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. సర్కిల్ డీసీ రాజు, ఎలక్ట్రికల్ ఎల్ఏ రమేశ్, కార్పొరేటర్ శ్రావణ్ వచ్చి పరిశీలించారు.

ప్రతి కాలనీని అభివృద్ధి చేస్తా

● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్/మల్కాజిగిరి, జనవరి 23: మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రతి కాలనీ సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ స్వర్ణాంధ్ర ఫేస్-2, జేజేనగర్‌లో కార్పొరేటర్ మీనాతో కలిసి సమస్యలను తెలుసుకున్నారు. స్థానికులు సీసీ రోడ్లు, డ్రైనేజీ అంతర్గత రోడ్లు, విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, వరదముంపునకు గురయ్యే కాలనీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు.కార్యక్రమంలో

యాప్రాల్‌లో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్, జల మండలి అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందిస్తాం..

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ని మల్కాజిగిరి ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సునీత మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో లోతట్టు ప్రాంతాల సమస్యలు, బండ చెరువు నుంచి వచ్చే వరదముంపు సమస్యను పరిష్కరిస్తామన్నారు.అనంతరం ఉర్సు కు ప్రత్యేకంగా రూపొందించిన చాదర్‌ను నాగ్‌పూర్‌లోని బాబా తాజుద్దీన్ దర్గాకు సంప్రదాయబద్ధంగా ఎమ్మెల్యే పంపించారు. కార్యక్రమంలో డాక్టర్ సంగీత, ముస్లిం పెద్దలు సయ్యద్ అతిక్, జావేద్, బషీరుద్దీన్, సికిందర్, ఏజాజ్, హఫీజ్, ఇబ్రహీం, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రైమరీ, ఉన్నత పాఠశాల విద్యార్థులకు విశ్వాసి సంగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం 1224 మంది విద్యార్థులకు చెప్పులు, మ్యాట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కమిషనర్ రాజేందర్ కుమార్, మేనేజర్ కే.చంద్రశేఖర్, సంస్థ నేషనల్ డైరెక్టర్ విజయ్‌కుమార్ బాబుజి, అధికారులు, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. – మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 23

వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలి

మేడ్చల్, జనవరి 23 : వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఉత్పత్తిని పెంచవచ్చని మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ టీమ్ డీన్ ప్రొఫెసర్ రాజారెడ్డి అన్నారు. యువత వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతి అమలుపై నైపుణ్యం సాధించడం ద్వారా స్వయం ఉపాధిని పొందవచ్చని తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో యువతకు డిప్యూడీఎన్ ఆఫ్ ఇన్నోవేషన్స్ మరియు ట్రాన్స్‌ఫర్ ఆఫ్ టెక్నాలజీ అనే అంశంపై 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి ఉపయుక్తంగా టెక్నాలజీని వినియోగించుకోవచ్చని, అయితే రైతులకు దీనిపై

మాట్లాడుతున్న డీన్ రాజారెడ్డి

అవగాహన లేదన్నారు. గ్రామీణ యువతకు నిపుణులు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జీవ ఎరువు, హాజోల్లా, కూరగాయల నర్సరీ, మామిడి నర్సరీ, వర్మీ కంపోస్ట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ తదితర అంశాలపై క్షేత్ర ప్రదర్శనలో అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుభాష్‌రెడ్డి, హార్టికల్చర్ ప్రొఫెసర్ మనోహర్, శివశంకర్, నవీన్, ఆనంద్‌సింగ్ పాల్గొన్నారు.

'రైతుబంధు' ఎందుకింత ఆలస్యం?

- వరి నాట్లు పూర్తవుతున్నా అందని రైతుబంధు
- నగదుపై సభ్యుల నిలదీత
- వాడి వేడిగా మేడ్చల్-మల్కాజిగిరి జడ్పీ సర్వసభ్య సమావేశం

మేడ్చల్, జనవరి 23 (నమస్తే తెలంగాణ): రైతుబంధు పథకం నగదు జమ ఎందుకు ఇంత అలస్యం అవుతుంది...వరి నాట్లు పూర్తయినా రైతులకు రైతుబంధు పెట్టుబడి సాయం ఎందుకు అందడంలేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ జడ్పీటీసీల మధ్య వాగ్వాదానికి దారి తీసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకాలంలో పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ అయిందని, ఇప్పుడు అలా ఎందుకు జరగడం లేదని జడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, డీసీఎంస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి.. జడ్పీచైర్మన్‌ను, కలెక్టర్‌ను ప్రశ్నించారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎంత మంది రైతులకు నగదు జమ అయిన వివరాలను వెల్లడించాలని సంబంధిత వ్యవసాయాధికారి మేరీరేఖను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 ఎకరాలు ఉన్న వారికే నగదు జమ అయినట్లు ఆమె తెలిపారు. త్వరలోనే మిగతా రైతులందరికి నగదు జమ అవుతుందన్నారు. రైతులకు వెంటనే పెట్టుబడి సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు

సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, చిత్రంలో కలెక్టర్ గౌతమ్

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: కలెక్టర్

మేడ్చల్ నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్‌లను స్థానికులకు అందించే సభ్యుల ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు.గ్రామపంచాయతీల్లో బిల్లుల వసూళ్లు సక్రమంగా జరగడంలేదని ఈ విషయంలో సమీక్షా సమావేశాలు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సభ్యుల సూచనల మేరకు జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ, పల్లె దవాఖానల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదని జడ్పీటీసీలు, ఎంపీపీలు ఆరోపించారు. కూరగాయల సాగుకు ముందుకు వచ్చే రైతులకు నారుకయ్యే ఖర్చు ను ప్రభుత్వం భరించాలని డీసీఎంస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

అన్ని శాఖల సమన్వయంతో అభివృద్ధి చేయాలి: జడ్పీ చైర్మన్

జిల్లాను అన్ని శాఖల సమన్వయంతో మరింత అభివృద్ధి చేసేలా కృషి చేస్తామని జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి అన్నారు. సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమన్వంతో ముందుకెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరిద్దామన్నారు.

ఉప్పల్‌లోని కురుమ సంఘం అదనపు అంతస్తుకు నిధులు మంజూరు చేశామని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కురుమ సంఘం నేతలకు మంగళవారం నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షుడు ఐలయ్య, రఘు, మల్లేశ్, కృష్ణ, జంగయ్య, పెంటయ్య, శివ పాల్గొన్నారు. – ఉప్పల్, జనవరి 23

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి

అభివృద్ధి పనులు ప్రారంభం

పీర్జాదిగూడ, జనవరి 23: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం మొదటి డివిజన్ సాయినగర్ కాలనీలో సుమారు రూ.25లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు నిర్మల, నాయకులు జావిద్‌ఖాన్, కాలనీ ప్రతినిధులు సోమయ్య, శ్రీనివాస్, శాంతికుమారి, బుచ్చిరెడ్డి, మోహన్‌రెడ్డి కరుణాకర్, అంజిరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ లీకేజీ మరమ్మతులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు

మల్కాజిగిరి, జనవరి 23: ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంఈఎస్ కాలనీ నుంచి లోతుకుంట నీటి పైపులైన్ లీకేజీ మరమ్మతులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నీటి సరఫరాను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాటర్ వర్క్స్ అధికారులతో కాలనీలల్లోని పైపులైన్‌లను సర్వే చేయించి అవసరమైతే మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ బిక్కులాల్, సతీశ్, మల్లేష్‌గౌడ్, ప్రేమ్, వీఎన్ రాజు, అరుణ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న స్వామి ఉత్సవాల్లో భాగంగా కొండ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో అంబర్‌పేటకు చెందిన సాయియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవుల ధూంధాం కార్యక్రమంలో పాల్గొన్న చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్పర్సన్ బొంతు శ్రీదేవి తదితరులు – చర్లపల్లి, జనవరి 23

'హనుమాన్' విగ్రహం ఆవిష్కరణ

మల్కాజిగిరి, జనవరి 23: వెంకటాపురం డివిజన్ కొత్తబస్తీ చౌరస్తాలో 29ఫీట్ల ఎత్తుతో ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జితేంద్రనాథ్, ప్రభాకర్, అశోక్‌రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సరేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, సూర్యకిరణ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

మేడ్చల్ రూరల్/మేడ్చల్, జనవరి 23: మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రంతో పాటు పలు అభివృద్ధి పనులను జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ప్రజావసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ పరిశీలన..

మేడ్చల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్‌పాస్‌ను జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, త్వరలో అండర్ పాస్‌ను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. కేంద్రం నిర్లక్ష్యం కారణంగా ప్రజలు అండర్‌పాస్ పూర్తి కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాయకులు సత్యనారాయణ, మల్లేశ్, నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

చిన్నతరహా పరిశ్రమలను ఆదుకుంటాం

● ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జనవరి 23 : చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి తనవంతు తోడ్పాటు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిన్నతరహా పరిశ్రమల ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. పరిశ్రమల సమస్యల పరిష్కారానికి తగిన సహకారం అందజేస్తామన్నారు. పారిశ్రామిక వేత్తలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని, పారిశ్రామిక ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరంతరం శ్రమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అలెగ్జాండర్, నేతలు సాయిజెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, మహేందర్, మహేశ్ గౌడ్, నర్సింహారెడ్డి, రవీందర్, బుచ్చన్న, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఎమ్మెల్యేను కలిసిన ఉపాధ్యాయులు

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ సొసైటీ నాచారం పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. పాఠశాలలో నిర్వహించే రిపబ్లిక్ డే వేడుకలకు రావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ప్రిన్సిపాల్ సౌజన్య, ఉపాధ్యాయులు మాధవిరెడ్డి, ప్రశాంతి, శారద, జ్యోతి, వినీల, కిరణ్మయి పాల్గొన్నారు.

జలమండలి ఎండీని కలిసిన ఎమ్మెల్యే..

జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిశారు. ఈమేరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలన్నారు. మురుగు నీటి, తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఎండీని కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, నాగేశ్వర్‌రావు, మహేశ్‌గౌడ్, జగన్ పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

ఘట్‌కేసర్,జనవరి 23 : ఘట్‌కేసర్ గట్టుమైసమ్మ జాతర ఏర్పాట్లను మంగళవారం అధికారులు పరిశీలించారు. ప్రతిఏటా ఘట్‌కేసర్‌లో జరిగే గట్టుమైసమ్మ జాతరను ఈ నెల 28న నిర్వహించాలని కుల పెద్దలు, గ్రామస్తులు, మున్సిపాలిటీ పాలకవర్గం సభ్యులు నిర్ణయించారు. చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కమిషనర్ ఎండి సాబేర్ అలీ, సీఐ మహేందర్ రెడ్డి, ఈఓ భాగ్యలక్ష్మి, మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు ఆలయం వద్ద తాగునీరు, పార్కింగ్, ట్రాఫిక్, దుకాణాలు, భక్తులు టెంట్‌లు ఏర్పాటు చేసుకునేలా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

సుభాష్ చంద్రబోస్ యువతకు ఆదర్శం

మేడ్చల్ / కీసర/ శామీర్‌పేట, జనవరి 23: సుభాష్ చంద్రబోస్ యువతకు ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి, బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడారన్నారు. మేడ్చ ల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తా వద్ద నిర్వహించిన నేతాజీ జయంతిలో మల్లికార్జున స్వామి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. మేడ్చల్‌లోని అత్వెల్లిలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు జాకట్ ప్రేమ్‌దాస్, వెంకటేశ్ చారి, ఈశ్వర్, మాజీ సర్పంచ్ యాదగిరి, నాయకులు రాఘవారెడ్డి, మహేశ్, విష్ణుకాంత్ పాల్గొన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పోతాయిపల్లిలో చంద్రబోస్ విగ్రహానికి మాజీ ఎంపీటీసీ జైపాల్‌రెడ్డి, మురళీగౌడ్, దర్శన్‌గౌడ్, మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాంచందర్‌యాదవ్, భరత్ సింగ్, బల్వంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో నేతాజీ చిత్రపటాలు, విగ్రహాల వద్ద నివాళులర్పించారు. కీసరలోని అమరవీరుల స్థూపం వద్ద సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, మల్లేశ్, రమేశ్, సాయిలు, సాయిగౌడ్, చారిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గంలో...

ఉప్పల్, జనవరి 23 : భారతదేశ పోరాట పటిమను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారంలోని నేతాజీ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

☛ **కాప్రా:** కాప్రాలోని నేతాజీ నగర్ చౌరస్తాలో ఉన్న నేతాజీవిగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, కేసీసీ ప్రతినిధి సంజీవరెడ్డి, బీఏ రాంచందర్ గౌడ్, మురళీగౌడ్, భాస్కర్‌గౌడ్, శివకుమార్, ఇందిరాగౌడ్, స్థానికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

☛ **చర్లపల్లి:** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి, శాస్త్రవేత్త హోమిజే బాబా వర్ధంతిని ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని ఎన్వీ భాస్కర్‌రావు భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్, శాస్త్రవేత్త హోమిజే బాబా చిత్ర పటాలకు స్ఫూర్తి సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి రావు, ప్రతినిధులు రాజమల్లు, నాగయ్య, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్‌రావు, జయప్రకాశ్,కేకే.ప్రసాద్, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, రుక్కయ్య, శ్రీనివాస్, బసవపున్నయ్య, లక్ష్మయ్య, సోమయ్యచారి పాల్గొన్నారు.

మేడ్చల్‌లో నిర్వహించిన నేతాజీ జయంతిలో పాల్గొన్న నాయకులు, ఎన్‌సీసీ విద్యార్థులు

కమలానగర్‌లోని ఎన్వీ భాస్కర్‌రావు భవనంలో..

కాప్రాలో నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పోతాయిపల్లిలో సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పిస్తున్న ప్రజలు

కీసరలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు